# ట్రెండు మారింది

- విజయార్కె



"ఇదన్యాయం... ఇదక్రమం... ఘోరం... దారుణం... నాశ్రాద్ధం..." రకరకాలుగా, వికవికాలుగా మొత్తుకున్నాడు గోపాలం.

"ఏంట్రా ... ఏం జరిగిందసలు... అసలు విషయం చెప్పకుండా టి.వి. చానెల్స్‌లో వచ్చిన ప్రోగ్రామ్‌నే వేసి హింసించినట్టుగా హింసిస్తున్నావు. కొంపదీసి నాన్‌స్టాప్‌గా టి.వి.గానీ చూడట్లేదుగా..." అడిగాడు గోపాలాన్ని అతని ప్రాణస్నేహితుడు సూరిబాబు.

"ఆమధ్యే డాక్టర్ టివేమియా వచ్చింది. టి.వి. కణాలు నీ బాడీని ఆక్రమించుకుంటున్నాయి అన్జెప్పగానే వెంటనే కేబుల్ కనెక్షన్ పీకిపారేశా. ఎప్పుడైనా మంచి ప్రోగ్రామ్ వస్తే పక్కింట్లోకెళ్ళి ఓ అరగంట చూసొస్తున్నా."

"మరింకేమిట్రా... అలా గొంతు చించుకుంటావు..."

అంతే, ఆ మాత్రానికే కదిలిపోయి సూరిబాబు

గుండెల మీద తలవాల్చేసి ఏడ్చేస్తున్నాడు గోపాలం.

"ఒరే... ఒరే.. ఎవరైనా చూస్తే అపార్థం చేసుకుంటార్రా. నా గుండెల మీదినుంచి తలతీసేసి, కళ్ళు తుడుచుకొని అసలు విషయం చెప్పరా..." గడ్డం పట్టుకు బతిమిలాడాడు సూరిబాబు.

"చెబుతాన్రా.. చెబుతాను.. నీకు గాక, ఇంకే చవటకు నాబాధలు చెబుతాను. అన్నాడు కళ్ళు తుడుచుకొని గోపాలం.

"ఏరా. నువ్వెప్పుడు నన్ను 'చవట' అని తిట్టావా? నీ ఆత్మీయుడిని నేనేనని పొగిడావా? డౌట్‌గా అడిగాడు సూరిబాబు."

"ఏదో ఒకటి లేరా... అసలు విషయం విను..." నేనా మధ్య పెళ్ళి చూపులకు వెళ్ళాను గుర్తుందా?

"ఆ◌ః లేకేం. గుర్తుంది..."

అక్కడ జరిగిందేమిటో ఎవరికీ చెప్పుకోలేక, మనసులో దాచుకోలేక నాలో నేనే ఇన్నాళ్ళు కుమిలిపోయాను. ఇప్పుడసలు విషయం చెబుతాను...' చెప్పడం ప్రారంభించాడు గోపాలం.


★ ★ ★

'బాబూ గోపాలం.. ఓసారి తలెత్తి అమ్మాయి వంక చూసి చెప్పు... అమ్మాయి వచ్చిందా? మెల్లిగా తలెత్తి చూశాడు. చూడగానే కళ్ళముందు మిరమిట్లు.

ఎంతందం... ఎంతందం... అనుకున్నాడు. అమ్మాయి మాత్రం తనలా సిగ్గుపడకుండా తననే చూస్తోంది. అలాగే నిశితంగా చూస్తుండడంతో కాసింత అనుమానం వచ్చి కలవరమూ కలిగింది.

తననా అమ్మాయి శల్యపరీక్ష చేస్తోన్న ఫీలింగ్ కలిగింది. 'రోజులు మారాయి. అమ్మాయికి — అబ్బాయికి మధ్య మనమెందుకు? అలా ఇల్లు మొత్తం చూసొద్దాం పదండి. గోపాలం తండ్రి, అమ్మాయి తండ్రితో అన్నాడు. అందరూ వీళ్ళిద్దర్ని వదిలి ఇల్లు చూడ్డానికి వెళ్ళారు.

"హెచ్.ఐ.వి. సోకిన బిడ్డ పక్కన పాఠశాలలో కూర్చున్నంత మాత్రాన లేదా ఎయిడ్స్ వ్యాధిగ్రస్థుడైన ఉపాధ్యాయుడివద్ద చదువుకున్నంత మాత్రాన పిల్లలకు ఆ వైరస్ సోకదు."



"రండి నా కారులో లిఫ్ట్ ఇస్తాను" అన్నాడు వంశీ.
'మీరే డ్రైవ్ చేస్తారా ? అయితే కాసేపు దేవుడికి ప్రార్థన చేస్తాను!' అని చెప్పాడు శ్రీను.
'ఏం మీకు నా డ్రైవింగ్ మీద నమ్మకం లేదా?' అన్నాడు.
'ఏం మీకు నా ప్రార్థన మీద నమ్మకం లేదా?' బదులడిగాడు శ్రీను.

చందూవంశీ
నంద్యాల

ఇద్దరి చూపులు కలుసుకున్నాయి.

"నా పేరు అడగాలనుకుంటున్నారు కదూ..." గోపాలం మౌనంగా ఉండడంతో తనే అడిగింది అమ్మాయి.

హాశ్చర్యంగా చూశాడు. తన మనసులోని మాటని ఎలా పసిగట్టిందో అర్థం కాలేదు.

"నా పేరు తనూజ. నాకు వంటొస్తుంది. అలా అని రోజూ మీకు వంటొండుతూ ఉండిపోను. అప్పుడప్పుడు మీరు కూడా వంట చేస్తుండాలి. మీక్కూడా వంటొచ్చా... రాకపోయినా ఫర్లేదు. నేను నేర్పిస్తా! అలాగే నాకు బట్టలు తెల్లగా తళతళలాడే రిన్ అడ్వర్టయిజ్‌లా ఉతకడం వచ్చు. అయితే నా బట్టలు నేనే ఉతుక్కుంటా... మీ బట్టలుకాదు. మీ బట్టలు కూడా ఉతకాలంటే. మీరు నా బట్టలు ఉతకాలి. ఇద్దరం షేర్ చేసుకోవాలి.. మీరు ఉద్యోగం చేస్తున్నారు. నేనూ చేస్తున్నాను. మీ ఖర్చులు మీకుంటాయి, నా ఖర్చులు నాకుంటాయి. ఇద్దరం సావధానంగా చర్చించుకొని ఖర్చులెలా 'ఖర్చు' చేయాలో చర్చించుకుందాం...

అన్నట్టు... మీరు మగాళ్ళు.. అమ్మాయిలతో తిరగాలని, షికార్లు కొట్టాలని, చిలక్కొట్టుడు రుచి చూడాలని ఉండొచ్చు. నాకే ఆబ్జెక్షన్ లేదు. నేనూ అలాంటి రిలేషన్ మెయింటెన్ చేయగల్ను... వద్దనుకుంటే మీరు బుద్ధిగా ఉండాలి.

నాకోసం మీరు బతికితే, మీకోసం నేను బతుకుతా. పెళ్ళయ్యాక మా నాన్న దగ్గరి నుండి లాంఛనాలని, అవనీ, ఇవనీ అడిగితే నేను తేలేను, కాకపోతే ఓ పని చేయగల్ను...

అప్పటివరకూ వచ్చినట్టు ఆమె చెప్పేవన్నీ వింటోన్న గోపాలం దీనంగా ఆమె వైపు చూసి అడిగాడు 'ఏమిటన్నట్టు'

"ఉమెన్స్ ప్రొటెక్షన్ సెల్" లో మీ మీద కంప్లయింట్ ఇవ్వగలను."

గోపాలం వెన్నులో నుంచి చలి బయల్దేరింది.

"హమ్మో... హమ్మో.. కాలాంతకురాలు" అనుకున్నాడు.

ఇవ్వన్నీ ఇష్టమైతే ఇద్దరు కలిసి పెళ్ళి చేసుకొని. ఒకరికోసం ఒకరం బతకాలనుకుంటే, "ఈ ఇంటినుంచి ఆ ఇంటికి ఎంత దూరమో, ఆ ఇంటి నుంచి ఈ ఇంటికీ అంతేదూరం. అన్న విషయం మీద మీకు నమ్మకం ఉంటే. నేను మీతో పెళ్ళికి రెడీ... ఏమంటావ్ గోపాలం? అడిగింది ఎలాంటి తొట్రుపాటు లేకుండా!

★ ★ ★

"వా◌ః అంటూ ఏడుస్తూనే ఉన్నాడు గోపాలం."

"అదిరా జరిగింది.నాకు ఏడ్వాలో, నవ్వాలో, రెండూ ఏకకాలంలో చేయాలో అర్థం కాలేదు. అమ్మాయి చూస్తే బావుంది. ప్రవర్తనేమో పోఖ్రాన్‌లో అణుపరీక్ష నా గుండెలమీద జరిగినట్టుంది."

సూరిబాబు ఒక్క నిమిషం ఆకాశంలోకి చూస్తూ...

'బాసూ.. ట్రెండు మారింది మనమే అడ్జస్ట్ అవ్వాలి'. అన్నాడు వేదాంతిలా. పైన తథాస్తు దేవతలు తథాస్తు అన్నారు చిర్నవ్వుతో!

"సూరిబాబూ... సూరిబాబూ.. అంటూ సుడిగాలిలా రూమ్‌లోకి వచ్చి, మంచం మీద ఉన్న సూరిబాబును చూసి "ఇదేం ఘోరంరా నువ్వు... నువ్వు సూసయిడ్ అటెంప్ట్ చేశావా? నమ్మలేకున్నాను". అన్నాడు గోపాలం సూరిబాబు కళ్ళలోకి చూస్తూ.

"ఒరే గోపూ..." అంటూ గోపాలం ఒళ్ళో తలపెట్టి వెక్కి వెక్కి ఏడవసాగాడు సూరిబాబు."

"ఊర్కోరా సూరి... అసలేమైంది? అను నయంగా అడిగాడు గోపాలం."

సీలింగ్ ఫ్యాన్ వైపు చూస్తూ చెప్పసాగాడు సూరిబాబు "రెండ్రోజుల క్రితం పెళ్ళి చూపులకు వెళ్ళాను... అక్కడ..."

★ ★ ★

"మీరు నాకు బాగా నచ్చారు, నేనూ మీకు నచ్చాను. ఇక్కడ మనం మాట్లాడుకోవడం కన్నా, మరో చోట మాట్లాడుకుందాం. రేపు చంద్రలోక్ కాంప్లెక్స్ దగ్గరికి వచ్చేయండి." అంది పెళ్ళికూతురు సూరిబాబు దగ్గరికివచ్చి అతనికి మాత్రమే వినిపించేలా!

ఎగిరి గంతేశాడు సూరిబాబు. 'పెళ్ళికి ముందే డేటింగేమైనా మొదలెడుతుందేమో...' డ్రీముల్లోకి వెళ్ళి వెంటనే తేరుకొని ఎప్పుడుతెల్లారుతుందా? అని ఎదురుచూడసాగాడు.

ఆ రాత్రి భారంగా గడిచింది.

వెంటనే బాత్రూంలోకి దూరాడు. నాలుగు బకెట్ల నీళ్ళతో స్నానం చేశాడు. రెండు సంతూర్‌లు అరగదీశాడు. పాయిజన్‌స్ప్రే మొత్తం బాడీకి స్ప్రే చేశాడు.

ఆటో ఎక్కి 'ప్యారడైజ్' అన్నాడు. ఆటో వాడు ఎందుకో తెలియదు గాని జాలీగా సూరిబాబు వైపు చూసి ఆటో స్టార్ట్ చేశాడు.

★ ★ ★

చంద్రలోక్ కాంప్లెక్స్.

ఆటో దిగ్గానే సూరిబాబుకు కాబోయే శ్రీమతి జీన్స్ అద్దిరిపోయి కనిపించింది.

సూరిబాబును చూడగానే చిర్నవ్వు చిందించి 'పదండి' అంది.

"డే టైంలో లాడ్జ్ బావోదేమో..." అన్నాడు సూరిబాబు సిగ్గులొలుకుతూ.

"మనం వెళ్ళేది లాడ్జ్‌కు కాదు".

లాడ్జ్ పక్కనే ఉండే... మీ ఫ్రెండ్ ఇల్లా? ఆశగా అడిగాడు సూరిబాబు.

"తినబోతూ రుచెందుకు? పదండీ" అంది.

★ ★ ★

ఇచ్చట ఎయిడ్స్ పరీక్ష చేయబడును.

అన్న బోర్డు చూసి అద్దిరిపడి, తనక్కాబోయే భార్య వైపు చూశాడు. "హలో.. డాక్టర్... ఇతనే నాక్కాబోయే హబ్బీ.. మీరు చాలా కేర్‌ఫుల్‌గా టెస్ట్ చేయాలి. హెచ్ఐవి పాజిటివ్ లేదని కన్‌ఫర్మ్ అయితేనే మా పెళ్ళి కన్‌ఫర్మ్ అవుతుంది. పనిలో పనిగా మీ బ్రదర్‌వస్తే స్పెర్మ్ కౌంట్ కూడా..."

"వాటీజ్ దిస్ నాన్‌సెన్స్" సూరిబాబు అరిచాడు. అతని తల తిరిగిపోతుంది".

"ఓహ్... సారీ... మీకుఅసలు విషయం చెప్పలేదు కదూ. మీకు ఎయిడ్స్ ఉందేమో అని టెస్ట్ చేయిస్తున్నాను. మీకూ కన్ఫర్మేషన్ కావాలంటే, నేను చేయించుకున్న రిపోర్ట్స్ ఇస్తాను."

"నాకు, నాకు ఎయిడ్స్ పరీక్ష ఎందుకు? పెళ్ళికాని అమ్మాయిలకు కన్యత్వ పరీక్ష, పెళ్లయ్యాక మొగుడు అనుమానంతో రోజూ శీలపరీక్ష చేసి, అనుక్షణం అనుమానిస్తే తప్పులేదు కానీ, పెళ్ళికి ముందు, తనక్కాబోయే మొగుడికి ఎయిడ్స్ లేదని కన్‌ఫర్మ్ చేసుకుంటే తప్పా? మీకు ఎంత మంది అమ్మాయిలతో పరిచయం ఉందో నాకేం... తెలుసు... ఒకవేళ నీకా జబ్బు ఉంటే, నేను, ఏ పాపమూ చేయకుండా మనకు పుట్టబోయే బిడ్డ 'శాపాన్ని' అనుభవించాలి... అందుకే ఈనాటి సగటు ఆడపిల్లగా ముందు జాగ్రత్త... ప్రివెన్షన్ ఈజ్ బెటర్ దేన్ క్యూర్..." అంది తాపీగా ఆమె.

★ ★ ★

"నా ఫ్లాష్ బ్యాక్ కన్నా నీ ఫ్లాష్‌బ్యాకే ఘోరంగా ఉందిరా సూరిబాబూ... నిజమే... బాసూ... ట్రెండు మారింది". కసిగా అని లేచాడు గోపాలం."

★ ★ ★

హెలెన్ అపార్ట్‌మెంట్ టివిలో "లేచింది నిద్ర లేచింది మహిళాలోకం" పాటొస్తోంది.

థర్డ్ ఫ్లోర్‌లోనూటనాలుగో నెంబర్ ఫ్లాట్‌లో నుంచి చప్పుళ్లు వినిపిస్తున్నాయి. పక్క ఫ్లాటులోకి క్రితం రోజే దిగిన గరుడాచలం బయటకు వచ్చి. ఎదురుగా ఉన్న ఫ్లాటతన్ని పిలిచి "ఏంటి పక్కఫ్లాటులో నుంచి చప్పుళ్లు వినిపిస్తున్నాయి. కొంపదీసి పక్కింటాయన వాళ్ళావిడ్ని చితకబాదుతున్నాడా?" అడిగాడు.

"మొన్నటిదాకా అదే జరిగింది. ఇప్పుడు 'సీన్' ఛేంజ్ అయింది. కూరలో కారం తక్కువైందని అరిచిన భర్త చెంపలు చెళ్లుమనిపిస్తుంది అతని భార్య. అంతే కాదు వళ్లు మండి రేపట్నుంచి కూర నువ్వే వండంటుంది."

నేను కూడా "ఆ..."

"అందుకే మాఆవిడ్ని పుట్టింటికెళ్ళి డబ్బులు తెమ్మనడం మానుకున్నాను." అన్నాడు గుమ్మం బయటనిలబడ్డ భార్య వైపు భయంగా చూస్తూ...

★ ★ ★

నిజ్జంగా ఇలా జరిగితే ఎలా ఉంటుంది? బాసూ... ట్రెండు మారిందని చెప్పకోమూ... ట్రెండు మారుతుందంటారా!

★

"ప్రపంచమంతటా ప్రతివారం కనీసం **15** వేల మంది స్త్రీలు హెచ్.ఐ.వి.కి గురౌతున్నారు. హెచ్.ఐ.వి. సంక్రమించిన స్త్రీల సంఖ్య గణనీయంగా పెరుగుతోంది. ప్రపంచంలో హెచ్.ఐ.వి. సంక్రమించిన యువజనుల సంఖ్య ఒక కోటి ఏభైలక్షలు దాటుతుండగా అందులో **40** శాతం మంది స్త్రీలు అందులోనూ భారతదేశానికి సంబంధించిన స్త్రీలే అధికసంఖ్యలో ఉండటం గమనార్హం".




'నువ్వు చేసిన పని ఏమైనా బాగుందా?' కూతుర్ని అడిగాడు గజదొంగ గంగులు. 'అదేంటి నాన్నా ?' అంది కూతురు. 'మన దగ్గర చేయి చాచి మామూలు తీసుకునే పోలీసుని ప్రేమిస్తావా?' వాపోయాడి గంగులు.

చందూ వంశీ
నంద్యాల.